





WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

# విజయ కెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY








ఆగస్టు 21 శుక్రవారం 2026 | సంపుటి : 18 | సంచిక : 197 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

FRIDAY AUGUST 21 2026 | VOL:18 | ISSUE: 197 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed


## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది: రాహుల్ గాంధీ

ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్

మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య

కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి



(మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీలో పాక్ హైకమిషన్ బయట బుల్డోజర్.. అసలేం జరిగింది?

అనుమతించిన హద్దులు దాటిన నిర్మాణాలపై చర్యలు

బారికేడ్లు, క్యూ నిర్వహణ నిర్మాణాల తొలగింపు

పాక్ హైకమిషన్ ప్రధాన గేటుకు జరగని నష్టం

ఇస్లామాబాద్‌లోనూ ఇటీవల



# సనత్‌నగర్ 'టిమ్స్'లో అందుబాటులోకి ఇన్‌పేషెంట్ సేవలు.. ఓపీకి భారీ స్పందన

రేపటి నుంచి ఇన్‌పేషెంట్ సేవలు ప్రారంభం

ఫ్యూమిగేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో ఐపీ సేవలకు ఏర్పాట్లు

ఓపీకి అనూహ్య స్పందన.. రోజుకు 700 దాటిన రోగుల సంఖ్య

హైదరాబాద్ సనత్‌నగర్‌లో ఇటీవల ప్రారంభమైన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్)లో ఆగస్టు 21, శుక్రవారం నుంచి ఇన్‌పేషెంట్ (ఐపీ) సేవలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఈ ఆసుపత్రిని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రారంభోత్సవం సందర్భంగా సందర్శకులు



ఆపరేషన్ థియేటర్లు, వార్డులను పెద్ద సంఖ్యలో సందర్శించడంతో బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ముప్పు ఏర్పడింది. దీనిని నివారించేందుకు యాజమాన్యం ఫ్యూమిగేషన్ ప్రక్రియ చేపట్టింది. గురువారంతో మొదటి దశ ముగియనుండటంతో శుక్రవారం నుంచి ఐపీ సేవలను మొదలుపెట్టనున్నారు. మరికొన్ని దశల్లో ఫ్యూమిగేషన్ పూర్తిచేసి, బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత శస్త్రచికిత్సలు కూడా ప్రారంభిస్తారు. ఇందుకు మరో రెండు, మూడు వారాల సమయం

(మిగతా 2వ పేజీలో..)

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్

దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్

డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు

నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు.



(మిగతా 2వ పేజీలో..)

## 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన.. పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

హల్ద్వానీ శుద్ధీకరణ ఘటనపై సీడబ్ల్యూసీలో ఖర్గే ఆవేదన

తనకు పార్టీ నేతల నుంచి తగిన మద్దతు రాలేదని అసంతృప్తి

సభా వేదిక శుద్ధీకరణ తనను అవమానించిందని రాజ్యసభలో ఆవేదన

ఘటన దురదృష్టకరమన్న జేపీ నడ్డా

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ లో తన సభ జరిగిన ప్రదేశాన్ని శుద్ధి చేయడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లోని పలువురు నేతలు



(మిగతా 2వ పేజీలో..)

## జేఎన్టీయూ స్పాట్ అడ్మిషన్ల సందడి.. నేడు, రేపు కూడా కౌన్సెలింగ్

ఈఏపీసెట్ తర్వాత జేఎన్టీయూలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ

హాట్ కేకుల్లా వేగంగా భర్తీ అవుతున్న ఇంజినీరింగ్ సీట్లు

జేఎన్టీయూ హైదరాబాద్, సుల్తాన్‌పూర్ కాలేజీల్లో సీట్లన్నీ పూర్తి

నేడు, రేపు పలు కాలేజీలకు కొనసాగనున్న స్పాట్ కౌన్సెలింగ్

ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు

ఈఏపీసెట్ మూడో విడత కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో, జేఎన్టీయూ పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఖాళీగా

(మిగతా 4వ పేజీలో..)



## తెలంగాణ విద్యుత్ రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులను ప్రజలకు చేరవేసేందుకే పవర్ ఎగ్జిబిషన్



టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

**హైదరాబాద్, ఆగస్టు 20, 2026:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర విద్యుత్ రంగంలో జరుగుతున్న సాంకేతిక, పరిపాలనా మరియు వినియోగదారుల సేవల విప్లవాత్మక మార్పులను ప్రజలకు ప్రత్యక్షంగా పరిచయం చేయడమే '»TGSPDCL Power Exhibition--2026" ప్రధాన ఉద్దేశమని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు. ఈ నెల 22, 23, 24 తేదీలలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించనున్న మూడు రోజుల పవర్ ఎగ్జిబిషన్‌లో తెలంగాణ విద్యుత్ రంగం గత దశాబ్దంలో సాధించిన ప్రగతి, ప్రస్తుతం అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక

(మిగతా 2వ పేజీలో..)

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్

ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు

రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ

తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22A ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా



(మిగతా 2వ పేజీలో..)

విజయకేరతం
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు మొండిచేయి: సంకేతం ఏమిటి?

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించినప్పుడు తెలంగాణ కు ఒక పెద్ద షాక్ తగిలింది. గతంలో జాతీయ స్థాయిలో కీలక పదవులు నిర్వహించిన ముగ్గురు సీనియర్లకు కూడా స్థానం దక్కలేదు. మహబూబ్ నగర్ కు చెందిన డీకే అరుణ జాతీయ ఉపాధ్యక్షురాలుగా, కె. లక్ష్మణ్ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా, బండి సంజయ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి గతంలో పదవులు దక్కాయి. కానీ ఈ సారీ వీరికి జాతీయ కార్యవర్గం లో అవకాశం దక్కలేదు. ఫలితంగా తెలంగాణకు జాతీయ కార్యవర్గంలో ఎలాంటి ప్రధాన ప్రాతినిధ్యం లేకుండా పోయింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఇలా జరగడం మొదటిసారి. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి వంటి నాయకులకు స్థానాలు దక్కడం ఈ వ్యత్యాసాన్ని మరింత స్పష్టం చేస్తోంది. ఈ నిర్ణయం కేవలం పదవుల పునర్వ్యవస్థీకరణ మాత్రమే కాదు. తెలంగాణ యూనిట్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలు, ఫ్యాక్షనల్ రాజకీయాలు, ప్రజా వేదికల్లో తరచుగా కనిపించే అసమ్మతులు జాతీయ నాయకత్వాన్ని అసంతృప్తికి గురిచేశాయని స్పష్టమవుతోంది. పార్టీలో సామూహిక కార్యాచరణ కంటే వ్యక్తిగత ఎజెండాలు ప్రాధాన్యం పొందుతున్నాయన్న సందేశం ఇందులో ఉంది. హైకమాండ్ ఇచ్చిన ఈ "మొండిచేయి"... తెలంగాణ నాయకులు ఇకపై ఐక్యంగా పనిచేయాలని, సంస్థను బలోపేతం చేయాలని, వ్యక్తిగత పోటీలను వదిలేయాలని చెప్పిన హెచ్చరికలా కనిపిస్తోంది. తెలంగాణలో బీజేపీ ఇటీవల కాలంలో ఎనిమిది లోక్‌సభ స్థానాలు సాధించి, కేంద్రంలో మంత్రి పదవులు కూడా పొందింది. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం సాధించాలని జాతీయ అధ్యక్షుడే ప్రకటించారు. "స్పెషల్ మిషన్"గా తెలంగాణను చూస్తున్నామని చెప్పిన నాయకత్వం ఇప్పుడు జాతీయ కార్యవర్గంలో సున్నా ప్రాతినిధ్యం ఇవ్వడం విరుద్ధంగా ఉంది. ఇది క్యాడర్‌లో నిరాశను కలిగించడమే కాకుండా, పార్టీ పైనా ప్రభావం చూపుతుంది. పక్క రాష్ట్రాలకు అవకాశాలు ఇచ్చి తెలంగాణను విస్మరించడం స్థానిక నాయకుల్లో అసంతృప్తిని పెంచుతుంది. అయితే ఈ నిర్ణయాన్ని పూర్తిగా ప్రతికూలంగా చూడకూడదు. బీజేపీ ఎప్పుడూ పనితీరు ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటుంది. బహిరంగ విమర్శలు, సోషల్ మీడియా ద్వారా జరిగే దాడులు పార్టీ చిత్రణను దెబ్బతీస్తాయని హైకమాండ్ స్పష్టం చేసింది. ఇప్పుడు తెలంగాణ యూనిట్‌కు రెండు మార్గాలు ఉన్నాయి---ఐక్యంగా మారి క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదా మరిన్ని సవాళ్లను ఎదుర్కోవడం. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు, 2028 అసెంబ్లీ ఎన్నికలు ఆశయాలు సాధించాలంటే ఈ సంకేతాన్ని సానుకూలంగా స్వీకరించాలి. జాతీయ నాయకత్వం తెలంగాణను విస్మరించడం కాదు, సంస్థను క్రమశిక్షణతో నడపాలని చెప్పడం. తెలంగాణ బీజేపీ ఈ "మొండిచేయి"ని సవాలుగా తీసుకుని, అంతర్గత విభేదాలను పక్కన పెట్టి, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తేనే 2028 లక్ష్యం సాధ్యమవుతుంది. లేనిపక్షంలో ఈ స్నబ్ కేవలం ఒక ముందస్తు హెచ్చరికగా మిగిలిపోతుంది. ఈ రాజకీయ పరిణామాన్ని ఎదుటి పార్టీ లు అస్త్రంగా ఉపయోగించే అవకాశాలు లేకపోలేదు. అయితే తెలంగాణ కు చెందిన ఓ ఎంపీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నాని, తెగ ఆరాట పడుతున్నారట, ఇందుకు కాంగ్రెస్ అధిష్టానాన్ని కూడా సంప్రదించారట. ఈ పరిణామాలు దీనికి సంకేతం. కాలమే చెప్పాలి.

**Sami, సీనియర్ జర్నలిస్ట్.**

## సనత్‌నగర్ 'టిమ్స్'లో అందుబాటులోకి ఇన్‌పేషెంట్ సేవలు.. ఓపీకి భారీ స్పందన

మొదటి పేజీ తరువాయి)

పట్టే అవకాశం ఉంది. మరోవైపు, టిమ్స్‌లో ఔట్ పేషంట్ (ఓపీ) సేవలకు రోగుల నుంచి భారీ స్పందన వస్తోంది. ట్రయల్ రన్ సమయంలో రోజుకు 200 మంది రాగా, బుధవారం ఈ సంఖ్య 700 దాటింది. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఓపీ రిజిస్ట్రేషన్లు స్వీకరిస్తూ.. మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు సేవలు అందిస్తున్నారు.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్‌ఎండీఏ (HMDA) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ULC) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# తెలంగాణ విద్యుత్ రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులను ప్రజలకు చేరవేసేందుకే పవర్ ఎగ్జిబిషన్

మొదటి పేజీ తరువాయి)

పరిజ్ఞానాలు, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత స్మార్ట్, విశ్వసనీయ, ప్రతిస్పందనాత్మకంగా తీర్చిదిద్దేందుకు సంస్థ చేపడుతున్న రాజాూణాూ విస్తరణ, FLISR వ్యవస్థ, స్మార్ట్ మీటరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలు, డిజిటల్ నెట్‌వర్క్ మ్యాపింగ్, వినియోగదారుల సేవల ఆధునీకరణ వంటి అంశాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెంటనే గుర్తించి స్పందించేందుకు రూపొందించిన ఆధునిక వ్యవస్థలు, పవర్ అంబులెన్స్ సేవలు, ఫాల్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలు ప్రజలకు ప్రత్యక్షంగా చూపించనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నెట్‌వర్క్ మ్యాపింగ్ కార్యక్రమం ద్వారా ఏ ఫీడర్‌పై ఏ ట్రాన్స్‌ఫార్మర్ ఉందో, ఆ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఏయే వినియోగదారులు ఉన్నారో ఖచ్చితంగా గుర్తించే సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేశామని తెలిపారు. దీనివల్ల ఫిర్యాదుల పరిష్కార సమయం గణనీయంగా తగ్గడంతో పాటు సేవల నాణ్యత మరింత మెరుగుపడిందన్నారు. విద్యుత్ అంతరాయాలను కేవలం పరిష్కరించడమే కాకుండా ముందుగానే గుర్తించి నివారించే ప్రివెంటివ్ మెయింటెనెన్స్ విధానాలను సంస్థ అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి వారం విద్యుత్ అంతరాయాలపై విశ్లేషణ నిర్వహించి, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఎగ్జిబిషన్‌లో 132 కేవీ సబ్‌స్టేషన్ మోడళ్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి--ప్రసారం--పంపిణీ విధానం, గృహ వైరింగ్ భద్రత, విద్యుత్ ప్రమాదాల నివారణ, సోలార్ విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజుూూ), ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ సాంకేతికతలు వంటి అంశాలను ప్రత్యక్ష నమూనాలతో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత విద్యుత్ రంగంలోని సాంకేతిక అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా వర్కింగ్ మోడల్స్, ఇంటరాక్టివ్ డిస్ప్లేలు, సైన్స్ ఆధారిత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనలు భవిష్యత్‌లో విద్యుత్, ఇంధన రంగాలపై ఆసక్తి పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ సేవలపై ఉన్న సందేహాలను నేరుగా అధికారులను అడిగి తెలుసుకునే ప్రత్యేక కన్స్యూమర్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి స్టాల్‌లో సంస్థ అధికారులు ప్రజలకు పూర్తి వివరాలు అందిస్తారని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆధునిక లేజర్ షోలు, డిజిటల్ ప్రజెంటేషన్లు, సేఫ్టీ డెమోన్స్ట్రేషన్లు, సాంకేతిక ప్రదర్శనలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పవర్ ఎగ్జిబిషన్‌ను ఎలాంటి బాహ్య సంస్థల సహకారం లేకుండా పూర్తిగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది స్వయంగా రూపకల్పన చేసి నిర్వహిస్తున్నారని సీఎండీ తెలిపారు. విద్యుత్ రంగంలో తెలంగాణ సాధించిన పురోగతిని ప్రజలకు చేరవేసి, వినియోగదారులు మరియు విద్యుత్ సంస్థల మధ్య మరింత అనుబంధాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు, ఇంజినీరింగ్ విద్యార్థులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి విద్యుత్ రంగంలోని ఆధునిక పరిణామాలను తెలుసుకోవాలని సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ ఆహ్వానించారు.

# మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది: రాహుల్ గాంధీ

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్

మొదటి పేజీ తరువాయి)

దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

**ఆర్థిక కూటమిగా ఎదగాలి**

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. 'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**సముద్ర తీరంతో అభివృద్ధి**

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

**నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి**

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రిబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

## ఢిల్లీలో పాక్ హైకమిషన్ బయట బుల్డోజర్.. అసలేం జరిగింది?

మొదటి పేజీ తరువాయి)

భారత హైకమిషన్ బయట బారికేడ్ల తొలగింపు

దేశ రాజధాని ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల అధికారులు గురువారం కూల్చివేతలు చేపట్టారు. హైకమిషన్‌కు అనుమతించిన హద్దులు దాటి కొన్ని నిర్మాణాలు, బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల ఉన్న రోడ్డుపై ఏర్పాటు చేసిన కొన్ని నిర్మాణాలను అధికారులు బుల్డోజర్‌తో తొలగించారు. హైకమిషన్ వీసా విభాగం వద్ద క్యూలను క్రమబద్ధీకరించేందుకు ఏర్పాటు చేసిన నిర్మాణాలు కూడా ఇందులో ఉన్నాయి. కూల్చివేతల తర్వాత అక్కడ శిథిలాలు కనిపించాయి. విరిగిన ఇనుప కంచెలు, గేట్లు, రేకులు, ఇటుకలు, కాంక్రీట్ ముక్కలు, ప్లాస్టర్ శిథిలాలు రోడ్డుపై పడ్డాయి. వీసా దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లు మాత్రం కనిపించాయి. అక్కడ 'విండో-1', 'పాకిస్థానీ పాస్‌పోర్ట్ ఓన్లీ', 'విండో-5 / కలెక్షన్ ఆఫ్ వీసా అప్లికేషన్స్' అనే సూచికలు ఉన్నాయి. హైకమిషన్ ప్రధాన ప్రవేశ ద్వారం, దాని చుట్టూ ఉన్న గోడలు, గుమ్మట ఆకార నిర్మాణాలు, పాకిస్థాన్ చిహ్నంతో ఉన్న పెద్ద ఇనుప గేట్లు యథాతథంగా ఉన్నాయి.

ఇస్లామాబాద్‌లోనూ ఇటీవల చర్యలు

ఢిల్లీలో ఈ చర్యలకు కొన్ని రోజుల ముందే ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ వెలుపల పాకిస్థాన్ అధికారులు భద్రతా బారికేడ్లు, పార్కింగ్ స్తంభాలను తొలగించారు. అయితే ఢిల్లీలో పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల కూల్చివేతలకు, అమెరికా రాయబారి సెర్గియో గోర్ జమ్మూకశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధం లేదని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. శ్రీనగర్ పర్యటనలో జమ్మూకశ్మీర్ 'భారత్‌లో ముఖ్యమైన భాగం' అని గోర్ వ్యాఖ్యానించారు. దీనిపై అమెరికా రాయబార కార్యాలయ అధికారిని పిలిపించి పాకిస్థాన్ వివరణ కోరింది.

విజయకెరటం
తెలుగు దినపత్రిక



# డీలిమిటేషన్ పై రేవంత్‌ను లైట్ తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్

- **తెలంగాణలో 50 శాతం సీట్ల పెంపు ఖాయం.. 117 సీట్లలో గెలుస్తామని పదే పదే చెప్తున్న రేవంత్**
- **గతంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలోనూ సీట్ల పెంపుపై తన ప్రతిపాదనలు చెప్పిన రేవంత్**
- **తెలంగాణ సీఎం ప్రపోజల్స్ ను లెక్కలోకి తీసుకోని కాంగ్రెస్ పెద్దలు**
- **తెలంగాణ రక్షణ సేన నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్**




**హైదరాబాద్ : నల్లగొండ ఆగస్టు 20 విజయ కెరటం ప్రతినిధి**

డీలిమిటేషన్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ హై కమాండ్ లైట్ తీసుకుందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో సీట్లు 184కు పెరుగుతాయని.. కాంగ్రెస్ పార్టీ 117 సీట్లలో గెలుస్తుందని రేవంత్ పదే పదే చెప్తున్నారని గుర్తు చేశారు. గతంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలోనూ 50 శాతం సీట్లు పెంచాలని రేవంత్ ప్రతిపాదించారని గుర్తు చేశారు. కానీ ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీ సహా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ కారణంగా దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే...రేవంత్ రెడ్డి మాత్రం అందుకు విరుద్ధంగా మాట్లాడుతుండటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. దక్షిణాదికి నష్టం చేసే డీలిమిటేషన్ ప్రక్రియను రేవంత్ రెడ్డి సమర్థించేలా మాట్లాడుతున్నారని ఇస్మాయిల్ విమర్శించారు. అసలు డీలిమిటేషన్ ద్వారా 50 శాతం సీట్లు పెరుగుతాయంటూ రేవంత్ రెడ్డి మాట్లాడటమేమిటన్నారు. అంటే కేంద్రం తీసుకునే నిర్ణయాలు రేవంత్ రెడ్డికి ముందే ఎలా తెలుస్తున్నాయంటూ ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఏమో డీలిమిటేషన్ వద్దంటుంటే రేవంత్ మాత్రం డీ లిమిటేషన్ కు మద్దతుగా మాట్లాడుతున్నారన్నారు. మోడీతో రేవంత్ కున్న దోస్తానా ఏంటో చెప్పాలన్నారు. అసలు రేవంత్ ది రాహుల్ లైనా? మోడీ లైనా ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. మోడీతో అంత దోస్తీ ఉంటే దాన్ని రాష్ట్ర ప్రజలకు మేలు చేసేందుకు ఉపయోగించాలే తప్ప ఇలా నష్టం చేసేందుకు కాదన్నారు.

**విదేశీ, ఢిల్లీ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

రేవంత్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఊ అంటే ఆ అంటే ఢిల్లీ వెళు_న్నారని ఇస్మాయిల్ మండిపడ్డారు. ఆయన ఢిల్లీ పర్యటనల కారణంగా రాష్ట్రానికి జరిగిన మేలేంటో చెప్పాలన్నారు. ఢిల్లీ పర్యటనలతో పాటు విదేశీ పర్యటనల్లో తిరుగుతూ తద్వారా వేల కోట్లు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నట్లుగా ముఖ్యమంత్రి ఊదరగొడుతున్నారన్నారు. కానీ ఆయన పర్యటనల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్ము దుర్వినియోగం అవటం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ఢిల్లీ పర్యటనలు, విదేశీ పర్యటనల ద్వారా ఇప్పటి వరకు వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. సింగపూర్ - దావోస్ లాంటి విదేశీ పర్యటన డైరీని బయటపెట్టాలన్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ అయిన పెట్టుబడుల లెక్క చెప్పాలన్నారు. విదేశాల్లో ప్రైవేట్ పర్యటనలకు వెళ్తున్న ముఖ్యమంత్రి అక్కడ ప్రజల సొమ్ము ఖర్చు చేస్తున్నారా? సొంత డబ్బు ఖర్చు చేస్తున్నారా చెప్పాలని కోరారు.

**ముఖ్యమంత్రి చేతకాని తనంతోనే సమస్యలు**

రాష్ట్రంలో ఎన్నో సమస్యలు పేరుకుపోయాయని సయ్యద్ ఇస్మాయిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేక యువత, ఉపాధి లేక మహిళలు, పథకాలు అందాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్యలేమీ ముఖ్యమంత్రి కనబడటం లేదని విమర్శించారు. మంచి జరిగితే తన ఖాతాలో వేసుకుంటూ చెడు జరిగితే మాత్రం తన చేతకానీ తనం అని సీఎం ఒప్పుకోవటం లేదన్నారు. ముఖ్యమంత్రి కి పరిపాలన చేతకావటం లేదని, మంత్రులను సమన్వయం చేయటం రావటం లేదని విమర్శించారు. తన చేతకాని తనం బయటపడకుండా ఉండేందుకే ఆయన నిత్యం డైవర్షన్ రాజకీయాలు చేస్తారని ఇస్మాయిల్ మండిపడ్డారు. ఇకనైనా ప్రధాని మోడీ తో సాన్నిహిత్యాన్ని రాష్ట్రానికి మేలు చేసేందుకు ఉపయోగించాలని సీఎంకు ఆయన హితవు పలికారు.

# డీలిమిటేషన్ పై రేవంత్ ను లైట్ తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్





- **తెలంగాణలో 50 శాతం సీట్ల పెంపు ఖాయం.. 117 సీట్లలో గెలుస్తామని పదే పదే చెప్తున్న రేవంత్**
- **గతంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలోనూ సీట్ల పెంపుపై తన ప్రతిపాదనలు చెప్పిన రేవంత్**
- **తెలంగాణ సీఎం ప్రపోజల్స్ ను లెక్కలోకి తీసుకోని కాంగ్రెస్ పెద్దలు**
- **తెలంగాణ రక్షణ సేన నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్**

**నల్లగొండ ఆగస్టు 20 విజయ కెరటం ప్రతినిధి**

డీలిమిటేషన్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ హై కమాండ్ లైట్ తీసుకుందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో సీట్లు 184కు పెరుగుతాయని.. కాంగ్రెస్ పార్టీ 117 సీట్లలో గెలుస్తుందని రేవంత్ పదే పదే చెప్తున్నారని గుర్తు చేశారు. గతంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలోనూ 50 శాతం సీట్లు పెంచాలని రేవంత్ ప్రతిపాదించారని గుర్తు చేశారు. కానీ ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీ సహా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ కారణంగా దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే...రేవంత్ రెడ్డి మాత్రం అందుకు విరుద్ధంగా మాట్లాడుతుండటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. దక్షిణాదికి నష్టం చేసే డీలిమిటేషన్ ప్రక్రియను రేవంత్ రెడ్డి సమర్థించేలా మాట్లాడుతున్నారని ఇస్మాయిల్ విమర్శించారు. అసలు డీలిమిటేషన్ ద్వారా 50 శాతం సీట్లు పెరుగుతాయంటూ రేవంత్ రెడ్డి మాట్లాడటమేమిటన్నారు. అంటే కేంద్రం తీసుకునే నిర్ణయాలు రేవంత్ రెడ్డికి ముందే ఎలా తెలుస్తున్నాయంటూ ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఏమో డీలిమిటేషన్ వద్దంటుంటే రేవంత్ మాత్రం డీ లిమిటేషన్ కు మద్దతుగా మాట్లాడుతున్నారన్నారు. మోడీతో రేవంత్ కున్న దోస్తానా ఏంటో చెప్పాలన్నారు. అసలు రేవంత్ ది రాహుల్ లైనా? మోడీ లైనా ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. మోడీతో అంత దోస్తీ ఉంటే దాన్ని రాష్ట్ర ప్రజలకు మేలు చేసేందుకు ఉపయోగించాలే తప్ప ఇలా నష్టం చేసేందుకు కాదన్నారు.

విదేశీ, ఢిల్లీ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

రేవంత్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఊ అంటే ఆ అంటే ఢిల్లీ వెళు_న్నారని ఇస్మాయిల్ మండిపడ్డారు. ఆయన ఢిల్లీ పర్యటనల కారణంగా రాష్ట్రానికి జరిగిన మేలేంటో చెప్పాలన్నారు. ఢిల్లీ పర్యటనలతో పాటు విదేశీ పర్యటనల్లో తిరుగుతూ తద్వారా వేల కోట్లు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నట్లుగా ముఖ్యమంత్రి ఊదరగొడుతున్నారన్నారు. కానీ ఆయన పర్యటనల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్ము దుర్వినియోగం అవటం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ఢిల్లీ పర్యటనలు, విదేశీ పర్యటనల ద్వారా ఇప్పటి వరకు వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. సింగపూర్ - దావోస్ లాంటి విదేశీ పర్యటన డైరీని బయటపెట్టాలన్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ అయిన పెట్టుబడుల లెక్క చెప్పాలన్నారు. విదేశాల్లో ప్రైవేట్ పర్యటనలకు వెళ్తున్న ముఖ్యమంత్రి అక్కడ ప్రజల సొమ్ము ఖర్చు చేస్తున్నారా? సొంత డబ్బు ఖర్చు చేస్తున్నారా చెప్పాలని కోరారు.

ముఖ్యమంత్రి చేతకాని తనంతోనే సమస్యలు

రాష్ట్రంలో ఎన్నో సమస్యలు పేరుకుపోయాయని సయ్యద్ ఇస్మాయిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేక యువత, ఉపాధి లేక మహిళలు, పథకాలు అందాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్యలేమీ ముఖ్యమంత్రి కనబడటం లేదని విమర్శించారు. మంచి జరిగితే తన ఖాతాలో వేసుకుంటూ చెడు జరిగితే మాత్రం తన చేతకానీ తనం అని సీఎం ఒప్పుకోవటం లేదన్నారు. ముఖ్యమంత్రి కి పరిపాలన చేతకావటం లేదని, మంత్రులను సమన్వయం చేయటం రావటం లేదని విమర్శించారు. తన చేతకాని తనం బయటపడకుండా ఉండేందుకే ఆయన నిత్యం డైవర్షన్ రాజకీయాలు చేస్తారని ఇస్మాయిల్ మండిపడ్డారు. ఇకనైనా ప్రధాని మోడీ తో సాన్నిహిత్యాన్ని రాష్ట్రానికి మేలు చేసేందుకు ఉపయోగించాలని సీఎంకు ఆయన హితవు పలికారు.

# ఓటరు జాబితా సవరణకు పార్టీల సహకారం కోరిన కలెక్టర్

**నల్లగొండ ఆగస్టు 20 విజయ కెరటం ప్రతినిధి**




ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలో మ్యాపింగ్ కానీ ఓటర్లు, అనామిలి ఓటర్లకు జారీ చేసే నోటీసులు ,తదుపరి నిర్వహించే పరిశీలన ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు . గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై సమావేశం నిర్వహించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, దీనిపై అదే రోజు నుండి సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు .ముసాయిదా ఓటరు జాబితాలో మ్యాపింగ్ కానీ ఓటర్లు, వివిధ కారణాలతో పేర్లు రాని ఓటర్లకు ముందుగా నోటీసులు జారీ చేయడం జరుగుతుందని ,అనంతరం వారి పారాలను పరిశీలించి తగు చర్య తీసుకోనున్నట్లు తెలిపారు. ముందుగా మ్యాపింగ్ కానీ,వివిధ కారణాలతో పేర్లు రాని ఓటర్లకు నోటీసులు ఇవ్వవలసి ఉందని చెప్పారు.అలాంటి ఓటర్ల సౌకర్యార్థం ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో రెండు, మూడు వార్డులకు కలిపి ఒక చోట బి ఎల్ ఓ లు , సూపర్వైజర్లు ఏఈ ఆర్ఓ లు ఓటర్ల వద్దకు వెళ్లి వివరాలను పరిశీలించి ఓటరు ద్వారా అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరిస్తారని తెలిపారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ముందుగా ముసాయిదా ఓటరు జాబితా బీఏలకు వెళ్లేలా చూడాలని, ఎవరైనా అభ్యంతరాలు చేయదల్చుకుంటే ఫారం -6,7,8 లలో సీఈవో వెబ్సైటు లేదా ప్రత్యక్షంగా బిఎల్ఓ, ఏ ఈఆర్వోలకు సమర్థించవచ్చని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చే అభ్యంతరాలను అక్టోబర్ 15 వరకు విచారణ నిర్వహించి తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై బిఎల్ఓ లు, సూపర్వైజర్లు ఏఈఆర్ ఓ లందరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్ 1 నుండి షెడ్యూల్ విడుదల చేసి ఆయా గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి హియరింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లు(బి ఎల్ ఏ) లను నియమించాలని చెప్పారు.పెండింగ్ ఎన్యూమరేషన్ ఫారాల పరిష్కారం,మరియు నోటీసుల పరిష్కారం వివరాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు,స్పెల్లింగులు, ఫోటో తదితర వాటికి సంబంధించి తప్పొప్పులను సరిచేయాలని, పోలింగ్ కేంద్రాల వారిగా లేదా ఆయా వార్డులలో నిర్వహించే హియరింగ్స్ ఓటర్లకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్వో దశరథ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ముంతాజ్ అలీ,బిజెపి నుండి పి. లింగస్వామి, సిపిఐ నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి తేలు అన్నారవి ,ఎన్సిపి నుండి ఎండి రఫీ,ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఎండి ఖాజా గౌస్ మొయుద్దిన్, ఏ ఏపీ నుండి అద్దంకి రవీందర్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఓటరు జాబితా సవరణపై పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలి

**నల్లగొండ ఆగస్టు 20 విజయ కెరటం ప్రతినిధి**

ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించినందున ఓటరు జాబితాలో మ్యాపింగ్ కానీ ఓటర్లు,అనామిలీ ఓటర్ల వివరాలను పరిశీలించేందుకు గ్రామ,మున్సిపల్ వార్డుల వారిగా నిర్వహించే సమావేశాలకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి చంద్ర శేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఉదయాదిత్య భవన్ లో సర్ పై ఏ ఈ ఆర్ ఓ లు,ఈ ఆర్ ఓ లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో సర్ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించినందున ఏ ఈఆర్ఓ లను, బిఎల్ఓలను సూపర్వైజర్లను అభినందించారు. మ్యాపింగ్ కానీ,వివిధ కారణాలవల్ల జాబితాలోకి రాని ఓటర్ల వివరాలను తెలుసుకునేందుకు, వారి వివరణలు వినేందుకు ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట గ్రామాలు, మున్సిపాలిటీలలో పోలింగ్ కేంద్రాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి హియరింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన స్థలం, తేది ,సమయాలను ముందే తయారు చేయాలని, ఓటర్లు ఎక్కువ ఉన్నచోట వారున్న చోటుకు వెళ్లి సమావేశాలు నిర్వహించి హియరింగ్స్ నిర్వహించాలని చెప్పారు. ఈ విషయమ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, హియరింగ్ కు ఓటరు ఎలాంటి ధ్రువ పత్రాలు తీసుకురావాలో ముందే తెలియజేయాలని, షెడ్యూల్ ను ముందు రోజే గ్రామాలు, వార్డులలో టామ్ టామ్ చేయించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను జాగ్రత్తగా రూపొందించాలన్నారు. అనామాలిస్ పై ముందే పరిశీలన చేసుకొంటే గ్రామాలకు వెళ్ళినప్పుడు పరిష్కారం సులభమవుతుందని చెప్పారు. కొత్తగా 49 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ఈ ఫోలింగ్ కేంద్రాలకు బి ఎల్ ఏలను నియమించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించాలని ఆదేశించారు. సర్ కార్యక్రమంలో భాగంగా చేపట్టే అన్ని పనులకు సంబంధించి లీగల్ స్క్రూ టిని ఉంటుందని, అందువల్ల అన్ని రకాల అంశాలకు సంబంధించిన ఫారాలు, ఫైళ్లు జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రతి ఫారం పై బిఎల్ఓ, ఏ ఈ ఆర్ ఓ రిమార్క్స్ ఉండాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి, 22 ఏ భూముల అప్లికేషన్లను పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డిఆర్ఓ దశరథ్,ఆర్డీవోలు,ఏ ఈ ఆర్ ఓ లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



విజయకెరటం
తెలుగు దినపత్రిక

# దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

- గ్రామాల అభివృద్ధికి అనేక సంస్కరణలు
- రాజీవ్ గాంధీది త్యాగాల కుటుంబం
- రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన ఏకైక లక్ష్యం
- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి
- పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నవభారత నిర్మాత, యువ సాధికారతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగానికి ఆనాడే పునాదులు వేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికాడని అన్నారు. గ్రామాల అభివృద్ధి,పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాడని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, చిరస్మరణీయమని అన్నారు.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని, ఆయనది త్యాగాల కుటుంబమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర నిర్వహించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని మతాలను, కులాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాలు,మతాల పేరుతో ఓట్లు అడుగుతూ మతోన్మాదిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందన్నారు. నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశానికి నాయకత్వం వహించి దేశ అభివృద్ధి కోసం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనం కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ శంకర్ ,అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, రేగట్టే లింగస్వామి గౌడ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,కత్తుల కోటి, పాదం అనిల్, సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కె.వి.ఆర్ సతీష్, వంగాల అనిల్ రెడ్డి,కంచర్ల ఆనంద్ రెడ్డి, ముజ్జు, సిద్ధార్థతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ ఆగస్టు 20 విజయ కెరటం ప్రతినిధి**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ. దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేముందు చూపుతో సాంకేతిక విప్లవానికి పునాది వేశాడు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడు యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీని త్యాగాల కుటుంబంరాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యం ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద పార్టీ ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస గౌడ్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి గార్లతో పాటు పాటు పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## "బెటర్ సిటీస్" ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి




**నల్లగొండ ఆగస్టు 20 విజయ కెరటం ప్రతినిధి**

జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో "మేరా షహర్, మేరా హక్", "మెహనత్ కే హాత్" నినాదాలతో చేపట్టిన "Better Cities" ప్రచారంలో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో "Better Cities" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు శ్రీ గుమ్ముల మోహన్ రెడ్డి , నల్లగొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ మామిడి కార్తీక్ , నల్లగొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, కంచర్ల ఆనంద్ రెడ్డితో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,


# జేఎన్టీయూ స్పాట్ అడ్మిషన్ల సందడి.. నేడు, రేపు కూడా కౌన్సెలింగ్

**మొదటి పేజీ తరువాయి)**

ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో ఈ సీట్లు వేగంగా భర్తీ అవుతున్నాయి.బుధవారం హైదరాబాద్‌లోని యూనివర్సిటీ అడ్మిషన్ల కార్యాలయంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌కు సుమారు 200 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. దీంతో క్యాంపస్ ప్రాంగణమంతా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడిగా మారింది. కౌన్సెలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే జేఎన్టీయూ హైదరాబాద్‌లోని 26 సీట్లు, సుల్తాన్‌పూర్‌లోని 8 సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయి. ఇక జగిత్యాల కళాశాలలోని రెండు సీట్లలో ఒకటి భర్తీ అయింది. సీట్లు శరవేగంగా భర్తీ అవుతున్నాయని అడ్మిషన్ల డైరెక్టర్ బాలునాయక్ వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా నేడు (గురువారం) మంథని, సిరిసిల్ల, పాలేరు కళాశాలలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. రేపు (శుక్రవారం) వనపర్తి, కోస్గి, మహబూబాబాద్ కళాశాలలకు అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుంది. ఈ కౌన్సెలింగ్ మొత్తం హైదరాబాద్ క్యాంపస్‌లోనే జరుగుతుందని అధికారులు తెలిపారు. సీట్ల కేటాయింపును ఈఏపీసెట్ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరీ మరియు ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా చేపడుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులకు 'ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత' ప్రాతిపదికన అవకాశం కల్పిస్తారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, అవసరమైన ఫీజుతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని అధికారులు సూచించారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528